## సౌరాష్ట్రం

వీధులవీధుల విభుఁడేఁగీ నిదె
మోదముతోడుత మొక్కరొ జనులు ॥పల్లవి॥

గరుడధ్వజ మదె కనకరథం బదె
అరదముపై హరి ి యలవాఁడె
యిరుదెసల నున్నారు యిందిరయు భువియు
పరఁగ బగ్గములు పట్టరో జనులు ॥వీధు॥

ఆడే రదివో యచ్చరలెల్లను
పాడేరు గంధర్వపతులెల్లా
వేడుకతో వీఁడె విష్వక్సేనుఁడు
ి కూడి యిందరునుఁ జూడరో జనులు ॥వీధు॥

శ్రీవేంకటపతిశిఖరముచాయదె
భావింప బహువైభవము లవే
గోవిందనామపుఘోషణ లిడుచును
దైవం బితఁడని తలఁచర్రో జనులు ॥వీధు॥ 286